**రాముడితో వున్న ఆనాటి సీత కథలో విషాదం వున్నా, ఆదర్శంగా నిలిచింది. సీత వుండి, రాముడు లేని యీనాటి కథ యెలా వుంటుంది?**

# “రామా!” అంది సీత.

ఆ మాట ఆమెచుట్టూ దగరగా వున్నవారికి వినిపించింది. కాని సీత చుట్టూ చూడలేక పోయింది. ఆమె కళ్ళు ఆశక్తిని కోల్పోయాయి. ఆమె చూపు ఆకాశంలోకి నిగిడ్చింది. అక్కడ రాముడు లేడు, అంతా శూన్యం.

ఆమె కళ్ళు నిరాశతో, బరువుగా మూసుకుపోయాయి. ఆమె చెవులు పనిచేయడం ఎపుడో మానుకున్నాయి.

‘‘రామాయణం ఎంత సుందరమైనది. రాముడు ఇప్పటికీ ఎందరికో ప్రీతిపాత్రుడు. ఆరాధ్య దైవం. ఇప్పుడు ఏడీ అటువంటి రాముడు?’’

అంతే, ఆ తరువాత సీత మనసుకూడా పనిచేయడం మానేసింది.



## ఆదిమధ్యం రమణమ్మ

* * *

“సీతా, తనూ చదువుకొనే రోజుల్లో ఎలా వుండేది? సెలయేరులా ఛెంగు ఛెంగున సరదాగా తుళ్ళిపడేది. వెన్నెల వచ్చి ఆమె ముఖంలో కాపురం పెటేది. పారిజాతా లొచ్చి, ఆమె పెదవుల్లో దాగేవి. గులాబులు ఆమె బుగ్గల్లో గుభాళించేవి. ఆమె కళ్ళు సంతోషాన్ని నింపుకొనేవి. ఆమె కళ్ళు చిత్రంగా తిప్పేది. చూపులు చిలిపిగా వుండేవి. పలువరస మల్లెమొగ్గలు గుచ్చినట్లుండేది. “కారుమబ్బు లేమో” అని కదిలించ వచ్చిన చల్లగాలితో చెలిమి చేసి ఆడుకునేవి ఆమె ముంగురులు.

ఆమె శరీరంలో పసిమి మిసిమి కలిసి కాపురముండేవి. మంచు తడిసిన మల్లె లాంటి తనువు. మధువులూరే మనసు.

ఆ రోజుల్లో వాళ్ళమ్మగారు ఆరోగ్యంగా వుండేవారు. తండ్రి ఆర్జన బాగుండేది. అత్త ఎంత ముద్దు చేసేది ఆమెని? గురువులెంత గర్వించేవారు ఆమెనుచూసి. ఆడమగ తేడా లేకుండా తల్లడిల్లేవారు ఆమె స్నేహం కోసం. ఆమె స్నేహం కోసం తనకీ, పారూకీ, రోజూ పోటీయే. రోజూ, దెబ్బలాడేకన్నులు తెరిచే కలలు కంటున్నట్లు వుండేది సీత. “ఈ లోకమంతా సుందర వుద్యాన వనమే” అనేది. రెక్కలవసరం లేకుండా విశ్వమంతా యెగిరి రాగలనే అనేది.” “రాముడులాంటి పురుషుణ్నే, నేను వరించేది” అనేది. కావ్యనాయకిలా వుండేది. అసలు రాముడొచ్చాడా?

శరీరమంతా మొత్తం చెమ్మగిల్లి, స్రవిస్తుంటె పమిటకొంగు నోట్లో కుక్కుకుంది కమల.

“కాలేజీలో తన క్లాస్‌మేట్ సీత. సీత అందం శ్రీ అయిన తననే మోహపెట్టేది. “సీతా ఎలా నెగ్గుకొస్తావో ఈ స్టూడెంట్స్‌తో” అంటె “ఈ లోకం నందనోద్యానవనం కాదే. పెద్ద తోట. రాళ్ళు వుంటాయి. ముళ్ళు వుంటాయి. అవి గుచ్చుకోకుండా కాళ్ళకి చెప్పు వేసుకోవడమే” అనేది తెలిగ్గా.

పుస్తకాలూ ఫీజులూ సాదా చీరలే కొనడానికి సతమతమయేవాడు. ఆమె తండ్రి. “ఆడపిల్లకింత చదువెందుకండీ” అని సాధించేది ఆమె తల్లి. “ఇంతసేపెందుకయిందీ” అని సణిగేది మేనత్త. ఇవన్నీ మనసులో పెట్టుకుని కాబోలు “నిద్రలో అయినా మంచి కలలు రావే” అనేది సీత.

డిగ్రీ చదువు మూడేళ్ళూ పెళ్ళి ప్రయత్నాలు చేస్తూనే వున్నాను. ఈ దేశంలో ఆడపిల్లల పెళ్ళా? అంతకంటె అమెరికా ప్రెసిడెంట్ పదవి సులభంగా సాధించవచ్చు. డిగ్రీ వచ్చాక పెళ్ళి ప్రయత్నాలు మానేసి, ఉద్యోగ ప్రయత్నాల్లో పడ్డారు- పరిస్థితు లటువంటివి.

సుశీలకి సీత తలపులలో గుండె బరువెక్కి పోయింది. కళ్ళు, ముక్కు, ముఖం వాచిపోయాయి.

సిత తన కొలీగ్. అయిదువేలు దాచారట పెళ్ళికని. అదే దక్షిణగా వటుకుని సీతా-ఉత్తరం పట్టుకుని తనూ. ఈ ఆఫీసులో వుద్యోగాలు సంపాదించారు.

నడిరాత్రి నిశ్శబ్ద నీరవ ప్రకృతిలో పున్నమివెళ్ళిన వెన్నెల తపస్సు చేసుకుంటున్నట్లు వుండేది సీత అందం. సీత అనేది- "ఈ ప్రపంచం ఒక పెద్ద అడివి. మహావృక్షాలు వుంటాయి క్రూరమృగాలూ వుంటాయి తోడేళ్లూవుంటాయి. తప్పించుకోవడం కష్టమే." అనేది. అలా అంటూ పైగా మగవాళ్ళతో చనువుగా మాట్లాడుతూ చిరునవ్వు లొలికిసూ - చనువుగా తిరుగుతూంటే - తనకి నిజంగా చాలా భయం వేసేది.

కానీ సీత చాలా తెలివైనది. తెలివిగా తప్పించుకోగలదు. అని అనిపించేది. అసలు ఎందుకు తప్పించుకోవాలీ అని ఆడపిల్లకి ఈ సమాజంలో ఏం న్యాయం జరుగుతోంది గనుక? ఇంకెందుకు న్యాయంగా నడవడం?

సీత పరిస్థితి చూశాక ఆవేశకావేషాలలో సమాజాన్ని కరకరా నవిలేయాలనిపించింది నిర్మలకి.

* * *

"సీత ఎంత అందంగా వుంటుంది! ఆమె సాన్నిధ్యంలో నించుంటె సంపెంగ పరిమళాలు ఆఘ్రాణిస్తున్నట్లు వుంటుంది ఆమె మాటలు వింటే సంగీతం వింటున్నట్లే వుంటుంది. ఆమె చిరునవ్వు విశాలంగా ఆమె పెదవులమీద పరుచుకుంటే తెలియని విషాద మేదో తొంగి చూస్తుంది. ఆమె గుచ్చిగుచ్చి చూస్తుంటే మనసు నెక్కడ దాచుకోవాలో బోధపడదు. ఆమె కలుపుగోలుతనాన్ని అవకాశంగా తీసుకుని ఏదో చెప్పాలని ఆరాటపడితే "చెప్పండి ఆలోచిస్తారేం? నన్ను ప్రేమిస్తున్నారు కదూ?" అని సీత అంటె తను ఆశ్చర్యసంభ్రమాల్లో మునిగి నోరు తెరిచాడు.

"పెళ్ళి కూడా చేసుకుంటానంటారు కదూ? అది మీ వల్లకాదండీ. అయినా అదెందుకండీ?" అని ఆమె ఇంకా




# మీరు ఎంతో అందంగా ఉన్నారు

మీ అందానికి
హ్యాండ్ లూమ్ హౌస్
మెరుగులు దిద్దుతుంది

చీరలు, శ్రేష్ఠమైనవి. అయినా ధర సమంజసం. సిల్కు, ఆర్ట్ మిక్స్చర్ కాటన్ - బనారస్, పోచంపల్లి, కంచి, ధర్మవరం, కాశ్మీరు, ఇంకా దేశంలో నలుమూలల ఖ్యాతి గాంచిన కేంద్రాల తయారీ. ఫర్నిషింగ్స్, బెడ్ కవర్లు వివిధ రకాలు-నమూనాలలో మీ కుటుంబంలో వారందరికీ రెడిమేడ్ దుస్తులు.

మీ వ్యక్తిత్వం ఉట్టి పడేలా చేయడానికి ఎన్నో హంగులు.

## హేండ్‌లూం హౌస్

(పూర్తిగా ఎయిర్‌కండిషన్-
చేనేత వస్త్రాల నిధి-)
మూవాని సోమప్పభవన్,
గాంధీభవన్ ప్రక్కన,
నాంపల్లి, హైదరాబాద్-
ఫోన్ : 50252

అదివారాలు-
శలవురోజులలోకూడా
తెరిచి వుంటుంది.



సంక్రాంతి స... ...న 20% ప్రత్యేక తగ్గింపు ధర
... 15 ... రకు

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనా సరే వానిరంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మమువలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Jeevan kalyan (B.B-8)
P.O. KATRI SARAI (GAYA)

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ శంభు నాథ్‌గారి మనుమడు శ్రీ కేశవమోహన్ లాల్‌చే (పేదవారికి) పంచి పెట్టబడు తున్నది.

ఈ మూలికను ఒకసన్యాసి శ్రీశంభు నాథ్‌కు ఇచ్చారు. నలభై సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థసేవకు మెచ్చి ప్రభుత్వం పింఛను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళమీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాలవ్యాధి పీడితులు కూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనం పొందారు. రోగులు ఈ మూలిక కోసం ఇంగ్లీషులోమాత్రమే వ్రాయండి.

శ్రీ కేశవ మోహన్‌లాల్
పో. బా. నెం. 11463, కలకత్తా-6.

(Print Art/K)

ఏమో అనబోతుంటె తన ఆరాటం ఆదుర్దా ఆక్కా. "మరి?" అన్న రెండక్షరాల్లో ధ్వనించాయి. ఆమె కళ్ళల్లోకి ఆశగా చూస్తుంటే- "అదే అయితే ఈ ఆఫీసుల్లో వుద్యోగం చేయడం మెందుకండీ? అక్కడే డబ్బు సంపాదించుదునుగా" అంది.

ఆ మాటకి అందులోని అర్థానికి సిగ్గుతో కుంచించుకుపోయి తల వంచుకున్నాడు. ఆమె మాటలు తన మనసులోని మాలిన్యాన్ని క్షాళితంచేసి స్నేహ జలంతో నింపగా, మరెప్పుడూ ఆమె అలాంటి మాటలు మాట్లాడే అవకాశం తనీయలేదు.

అలాంటి సీత- సీత. వెక్కి వెక్కి పడ్డాడు వెంకు.

"సన్నజాజి మొగ్గ మానవ రూపుదాల్చి చిరునవ్వులు చిందిస్తూ చలాకీగా తిరుగుతోందా. అనిపించేది సీతని చూస్తే.

చిలిపిగా చూసినా చిరునవ్వులే చిందించేది. అలా ఒకరోజు దగ్గరగావచ్చి నిలేసి "మీకింకా పెండ్లి కాలేదా?" అని అడిగింది తాను తబ్బిబ్బయాడు. తన నరాలన్నీ లీలలా పొంగాయి. తన ఛాతీ వుబ్బింది. గర్వంగా తన కళ్ళు తళుక్కున మెరిసే వుంటాయా మాటకి.

ఆ సంతోషంలో సత్యం మనసులో దాగిందికాదు.

"అయిందండీ నలుగురుపిల్లలుకూడా" అన్నాడు. "చూశారా నలుగురు పిల్లల తండ్రినయినా యెట్లా వున్నానో?" అని గర్వంగా చూశాడామె కళ్ళల్లోకి.

ఒక క్షణం తటపటాయించి "అయితే దాంపత్య జీవితంలో మీకు సుఖశాంతులు లేవన్నమాట" అంది.

తను గతుక్కుమన్నాడు. అది సీతకెలా తెలిసింది? అవసరార్థమై అప్పడాల పిండి ముద్దలాంటి అమ్మాయినిచేపట్టాడనీ అది ఎంత వత్తిడి తెచ్చినా అందమైన అప్పడంలా మలచలేక పోతున్నాడనీ ఎలా తెలిసింది చెప్మా? ఇంతలోనే మరో బాంబు.

"నన్ను కాంక్షిస్తున్నారు కదూ? నా ద్వారా జీవితంలోని వెల్తి తీర్చుకోవాలనుకుంటున్నారు కదూ?" అంది.

సిగ్గు లేకుండా తన ముఖంలోని భావ చలనాలన్నీ మౌనంగా కదలిక లేకుండా అవునన్నట్లు స్థిరంగా వుండిపోయాయి కాబోలు.

తనే మళ్ళా అంది. "కాని. కాని నేను సీతనండీ. నాకు రాముడు కావాలి. రాముడు కావాలి" అంది. రాముడు అన్న దగ్గర

# సంక్రాంతి

వచ్చె సంక్రాంతి:లోకాన హెచ్చుకాంతి;
వచ్చె చేమంతి, పోడుముల్ తెచ్చు బంతి:
చేలి బాలెంత లెంతొ అందాలు దాల్చె:
మేలి బంగారమ్మంట, ధాన్యాల పంట:

వచ్చె సంక్రాంతి; దారిలో ముచ్చటైన
రంగవల్లులెన్నొ తీర్చి రంగనాజ
నమ్మ; లిమ్మగా కన్యాచయమ్ము పాడి
రిళ్ళ ముంగిళ్ళ చిట్టి గొబ్బిళ్ళు తట్టి!

వచ్చె సంక్రాంతి; ఊరూర పచ్చతోర
ణాలతో గేహ దేహముల్ సస్యశోభ
నందుచుండె; ప్రత్యూషమ్ములందు శ్రీని
వాసు కీర్తించి మేల్కొల్పు దాసరయ్య!

వచ్చె సంక్రాంతి; కోర్కెలందిచ్చు సిగ్గు
పెళ్ళికూతుళ్ళ కళ్ళలో నుల్లసిల్లు!
రాగభరిత భావములట్లు భోగిమంట
లాకసమునంట చలువిరుల్ సోకవంట!

వచ్చె సంక్రాంతి; వైకుంఠవాసమంది
రోత్తర ద్వార కవాటమ్ము నెత్తినారు
మేలుకొన్న జేజేలు; లోకాల నేల
ఉత్తరాయణంబందు సూర్యుండు సాగు!

వచ్చె సంక్రాంతి: దర్పించి వామనుండు.
ధూర్తుబలి నాడు నడుగంట ద్రొక్కినాడు;
స్వార్థపరుల దుర్మదుల దౌర్జన్యమంత
రింపజేయు పర్వం బింపు సొంపు నింపు!

—డాక్టర్ వింజమూరి

వత్తి పలుకుతూ, దిగులుగా ముఖం వంచింది.

దాచిపెట్టి మెత్తని చెప్పుతో కొట్టినట్లు అయింది. సిగుతో నరాలన్నీ బిగదీసుకుపోయాయి. ఊపిరాడనట్లు అయింది. అయినా అనుభవజ్ఞుడు కాబట్టి సమ్మళించుకున్నాడు. "ఛాఛా. ఏం మాటలమ్మ అవి. రేపే సోదరి స్వయంవరం చాటించాను? రాము డెక్కడున్న కొట్టుకు రావలసిందే" అన్నాడు నవ్వి.

"అదంత సులువాండీ" అని పేలవంగా నవ్వి కదిలి పోయింది. అటువంటి సీత- సీత.

జేబురుమాలంతా తడిసి ముద్దయింది జయరాంకి.

"సీతని ఎవరు వరించరు? కాని సీతకి స్వయంవరానికి సావకాశం లేదు." విల్లులా ఒంపులు తిరిగిన శరీరంగల సౌందర్యరాసి సీత. ఆమెను విల్లు విరిచి

వివాహం చేసుకోవలసినదే కాని. కాని. కాలం మారిపోయింది ఆమె రాజకుమార్తె కాదు! ఇంటింటా చిక్కని పరిస్థితుల్లో సీతలు. చుక్కల ధరల వరల్లో వధువు. సీత తలిదండ్రులు కట్నాలు తెలేరు. సీత అయిదారు వందలు సంపాదిస్తున్నా అవి ఇంట్లో అవసరాలకి కరువు పెటాలి.

దాచడానికి వీలులేదు. సీత పరిస్థితి తనకి బాగా తెలుసు. తన పరిస్థితీ అలాంటిదే! అయినా ఆలోచించి ఆలోచించి ఓరోజు అన్నారు. సీతా! మిమ్మల్ని నిండుమనసుతో ప్రేమిసున్నాను పెళ్ళిచేసు కుంటాను నాకు మీ డబ్బు కానీ అవసరంలేదు మీరే కావాలి. కాని. కొద్ది రోజులు ఆగాలి" అన్నాడు నిరాడంబరంగా.

సీత ఆశ్చర్య సంభ్రమాలతో నమ్మలేనటు చూసింది.

"అవును సీతా మీరు మీరుగా ప్రేమిస్తున్నాను" అన్నాడు తను.

అకస్మాత్తుగా తన చెయ్యి పట్టి నొక్కింది. సంతోషంతో. ఆమె ముఖం. వేయి రేకులుగా విప్పారింది.

ఆ రోజు లగాయితూ జీవిత విషాదం నుంచి. సంతోషాన్ని పిండుకున్నారు.




కులాసా షైర్లు తిరిగారు. సీత మధుర పరిమళంలా తనని చుటుకుపోబోతే — "పరిమళాలు దూరం నుంచే ఆఘ్రాణించాలి మధుపాత్ర నపుడే కలబోసుకోరాదు" అని తనే నిగ్రహంతో ఆమెను దూరంగా వుంచేవాడు కాని. కాని చివరికేం జరిగింది? తన సంపాదనతో చెల్లెలి పెళ్ళి చెయ్యలేకపోయాడు. ఒక మంచి సంబంధం వచ్చింది చెల్లికి. అది జరగాలంటే ఆ వరుని చెల్లెలిని తాను వివాహమాడాలి. అమ్మ ఆక్రోశం. చెల్లెలి కళ్ళల్లో ఆశ ఈ రెంటికీ మధ్య తాను చిక్కక తప్పదు. సీతకి ఎవరూ చేయని దగా చేశాడు. అటువంటి సీత కేమయినా అవుతుంది. తన లాంటి వారు బ్రతకడ మెందుకు? చావక. చావులేక ఇదీ ఒక బ్రతుకేనా?

"అయ్యో! సీతా! గుండెలనెవరో పిండినట్లుకాగా. గుండెలనరచేతిలో నొక్కుకున్నాడు. సీతనలా చూడలేనట్లు కళ్ళు మూసుకున్నాడు వాసు.

"ఆ రోజు చిరాగ్గా చాలా అలసటగా వుంది" పేషెంట్స్ ఎక్కువై.

చల్లగాలిలా చిరునవ్వులొలకబోస్తూ తన సమక్షంలో కొచ్చింది సీత.

"ఏంటే చాలా కాలానికి కనబడ్డావ్? ఏం యిలా వచ్చావ్" అంది. సంభ్రమంతో చేయిపట్టిలాగి తనముందు కుర్చీలో కూర్చొబెట్టింది.

చకచకా మరలా పేషెంట్స్‌ని పంపేసి "చెప్పు ఏంటిలా వచ్చావ్?" అంది తను.

"డాక్టర్స్ దగ్గరికి ఎందు కొస్తారే, నాకు

నచిత్ర మాస పత్రిక మీకు అందిస్తున్న రెండు సీరియల్స్!

# మహిళ

జనవరి 1980 సంచికనుండి

## రాణీ రజియా

చారిత్రాత్మక నవల రచన: గౌతమ్

ఈ నాటి ఇందిరాగాంధీ రాజకీయ జీవితానికి రాణీ రజియాకు ఎంతో దగ్గర సంబంధం కనిపిస్తుంది. ఏలికలైన యీ యిద్దరికీ వున్న పోలికలు ఉత్సాహవంతంగా, అత్యంత రసవత్తరంగా చిత్రీకరించబడిన నవల


## కలలనుంచి....

మీ అభిమాన రచయిత్రి డా॥సి. ఆనందారామం కలంనుంచి వైవిధ్యం గల సరికొత్త నవలగా వెలువడుతున్న మరో విలువైన రచన యిది

పాఠకుల నలరించే యీ రెండు నవలలు జనవరి సంచిక నుంచే మొదలు! మామూలు శీర్షికలతో బాటు ఎన్నెన్నో వినూత్న శీర్షికలు, రంగురంగుల హంగులతో మామూలు వెల రూ 2లకే వెలువడుతుంది.

నేడే మీ ప్రతిని రిజర్వు చేసుకొనండి.

మహిళ, తిరుపతి 517 501.



సంక్రాంతి ముగ్గు చిత్రం : వసుపులేటి లక్ష్మీతులశమ్మ, అమరావతి

జబ్బు. మూడు నెలలయింది. కడుపేమో చెప్పు" అంది కిలకిలానవ్వి.

"ఛీ పోవే ఏం మాటలవి." అని చెయి పట్టి తన ప్రయివేటు రూంలోకి తీసుకు వెళ్ళి పరీక్షించింది.

భయంకర నిజాన్ని దాచడానికి ప్రయత్నించే తన ముఖంలోని నీలి నీడలు. సీత గ్రహించే వుంటుంది. అయినా సమ్మళించుకుని తెచ్చిపెట్టుకున్న చిరునవ్వుతో ముందు గదిలోకి వచ్చి కూర్చుంది. తన ఎదురుగా సీతా వచ్చి కూర్చుంది.

మనసులో విషాద వీచికలు ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే సీతతో ఏమీ మాట్లాడ లేకపోయింది కొద్ది క్షణాలు.

"ఏంటే అలాఅయిపోతున్నావ్ ? నా జబ్బేమిటో చెప్పూ." అని నిలేసింది సీత.

"ఛీ నీకు జబ్బేమిటే ఏ జబ్బూ లేదు అంది తను."

"ఆ భయంకర విజాన్ని ఎలా చెప్పడం ? సీతతో ఆ తరువాత ఆ మాటా ఈమాటా మాట్లాడి. "ఇపుడు నీ వయ సెంతా?" అంది.

నాలుగువేళ్ళు చూపించింది.

"నాలుగేళ్ళా చిట్టిపాపా ?" అంది తను.

"పదెట్టి గుణించుకో" అంది, కసిరి నట్లుగా.

తామిద్దరూ పి. యు. సి. వరకు కలిసే చదివారు. ఆ తరువాత తమ దారులు విడిపోయాయి. ఆమె ఆర్ట్సు కాలేజీకి తాను మెడికల్ కాలేజీకి. తను చకచకా పైకి యెక్కివచ్చి ఈ నర్సింగ్ హోంలో పని చేస్తోంది. అన్ని స్తోమతులూ వున్నాయి కాని సీత.?

తను యెంత మాటల్లో పెట్టి అడిగినా వయసెందుకడిగిందో గ్రహించేస్తుందేమో. అయినా తన నోటితో అదెలా చెప్పడం సాధ్యమవుతుంది?

"ఇంతకీ నాకు జబ్బేమిటో చెప్పవేమే" అంది చేయిపట్టి గుంజి.

"ఛీ పోవే నీకు జబ్బేమిటి ? నీకు మందులు తాగాలని సరదాగా వుంటే చెప్పు బోలెడు మందులిస్తా, సూదులు పొడుస్తా సరా." అంది తను. తొణక్కుండా.

కాసేపు ఆ కబురూ ఈ కబురూ చెప్పి. ఆరోజు వెళ్ళిపోయిన సీత. ఆ తరువాత కొద్ది నెలలకే మళ్ళా వచ్చింది, విషాద వీచికలా.

చేయిపట్టుకోగానే కన్నీరు చిందించింది సీత.

"ఏంటే ఏంటయింది" అని తను గాబరాగా అడిగింది.

"చూసి చెప్పు. ఇపుడూ నాకు జబ్బు కాదంటావా?" అంది గద్గద స్వరంతో.

గుండె దడదడ లాడుతుంటే సీతని లోనికి తీసుకువెళ్ళి పరీక్షించింది "సీతా! అని ఆరుపులాంటి పిలుపు తన నోటినుంచి అప్రయత్నంగా వచ్చింది" చెప్పు ఏం చేసావ్? ఎపుడూ లేనిది యిలాంటి పరిస్థితి ఎలా వచ్చింది? ఎలా తెచ్చుకున్నావ్?" అని బల్లమీదున్న సీతని కుదిపేసింది. దుఃఖం తనని కుదిపేస్తుండగా సీత లేచికూర్చుని యోగినిలా నవ్వింది.

"గతసారి వచ్చినప్పుడు నువ్వు చెప్పకపోయినా నేను గ్రహించానే నాకే జబ్బూ లేదన్నాక. నా వయసడిగావు నేనర్థం చేసుకున్నాను. నా కింక ఋతుక్రమం ఆగిపోతుందని అందుకే రెండు నెలలు మూడు నెలలకోసారి వస్తోందని. నాకీ చివరి యౌవ్వనదశలో ఒక్కసారి ఒక్కసారి పురుషత్వాన్ని అనుభవించా లనుకున్నాను అనుభవించాను. నా స్త్రీత్వం మాతృత్వాన్ని ప్రసాదించబోతూందని గ్రహించాను. పసిగట్టాను.

"పసిగటి" అని గద్దించింది తాను కోపం ముంచుకొస్తుంటే.

"ఏదో మింగానే సరిచేయలేవా?" అంది దీనాతి దీనంగా.

"మింగకుండా రాలేక పోయావా సులువయేది" అంది చిరాకు నటిస్తు.

కాని కాని లోలోన దుఃఖ సముద్రాలు అప్పటికే పొంగుకొస్తున్నాయి. డాక్టర్‌గా తన సహజ గాంభీర్యంతో.

తన శక్తులన్నీ ఏకంచేసి సరిజేయడానికి చూసింది. కాని సమయం మించిపోయింది కడుపులో ఏదో కంతి అయి చితికిందనీ కాస్త ముందుగావస్తే ఆపరేషన్ చేసే దాన్నని అబద్ధం చెప్పింది సీత తలిదండ్రులకు, సీత కోరికపై.

సీత క్షణ క్షణం క్షీణించింది చేతులారా చావును కొనితెచ్చుకుంది. తెలివి తక్కువగా. సీత రాముడు కావాలినది. చివరికి చనిపోతూ కూడా 'రామా' అని కలవరిస్తూ ఆకాశంకేసి చూసింది. ఆకాశంలో ఏముంది శూన్యం తప్ప?

"అయ్యో పిచ్చి సీతా! రాము లెక్కడున్నారే ఈ లోకంలో. రాముడెక్కడున్నడే రామాయణంలో తప్ప " అని మనసులో అనుకుంటూ గుండెలు పగిలేలా ఏడ్చింది. డాక్టర్ శాంత.

సీతశవం చుట్టూవున్న బంధు మిత్ర జనమంతా సీతకి సంబంధించిన విజం తమకితప్ప యితరులకి తెలియదు కదాఅని యెవరికివారే అనుకుంటుంన్నారు.

రాముడులేక సీత శాశ్వతంలా కళ్ళు మూయవలసి వచ్చింది. ★